ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ప్రభాత ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 305 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# పదేళ్లు నేనే సీఎం.. నాకు పోటీ లేదు:



## ఢిల్లీలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

వచ్చే పదిన్నరేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానన్న రేవంత్ రెడ్డి

ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు చివరి దశకు చేరిందని వెల్లడి

కిషన్ రెడ్డి కోరితే సీబీఐ విచారణకు సిద్ధమని ప్రకటన

కేసీఆర్‌ను జైల్లో పెట్టాల్సిన అవసరం లేదన్న సీఎం

జూబ్లీహిల్స్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని కీలక ప్రకటన

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే పదిన్నరేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని, తనకు రాష్ట్రంలో ఎవరూ పోటీ లేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా, ప్రతిపక్షాల్లో కూడా తనకు పోటీ ఇచ్చే నాయకుడు లేడని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

**ఫోన్ ట్యాపింగ్ కేసుపై సీబీఐ విచారణకు సిద్ధం**

రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు చివరి దశకు చేరుకుందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కేసులో తాము పూర్తిగా ఆధారాల ప్రకారమే ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. ఈ అంశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరితే సీబీఐ విచారణ జరిపించేందుకు కూడా తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఈ మేరకు కేంద్రానికి లేఖ రాస్తామని సవాల్ విసిరారు. ఇటీవలే ఈ కేసులో సిట్ అధికారులు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులను విచారించిన నేపథ్యంలో సీఎం వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.

**కేసీఆర్‌పై వ్యాఖ్యలు**

బీఆర్ఎస్ నేతల విమర్శలపై స్పందిస్తూ, తనను విమర్శించిన వారికే తాను సమాధానం ఇస్తున్నానని, ఎవరిపైనా వ్యక్తిగత కక్ష సాధించడం లేదని అన్నారు. "కేసీఆర్‌ను జైల్లో పెట్టాలనుకుంటే ఎప్పుడో పెట్టేవాడిని. కానీ, ఆయన ఫామ్‌హౌస్‌కే పరిమితమై స్వీయ శిక్ష విధించుకున్నారు. అలాంటి వ్యక్తిని జైల్లో వేయాల్సిన అవసరం నాకు లేదు" అని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీ కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలు ఉన్నప్పటికీ కేటీఆర్‌ను ఈడీ ఎందుకు విచారించడం లేదని ఆయన ప్రశ్నించారు.

**సింగరేణి, కాళేశ్వరం అంశాలు**

సింగరేణి బొగ్గు గనుల కేటాయింపు వివాదంపై రాబోయే అసెంబ్లీ బడ్జెట్ ..మిగతా 2లో



## తెలంగాణ వచ్చినా ఉద్యమకారుల కుటుంబాలకు

# అన్యాయం: కవిత

బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయి: కవిత

బడ్జెట్ లో ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్

త్వరలోనే కొత్త రాజకీయా పార్టీ పెడతామని వెల్లడి

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం)**

కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ఉద్యమం సాగినప్పుడు ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని భావించామని... కానీ రాష్ట్రం వచ్చాక తీరని అన్యాయం జరిగిందని కేసీఆర్ కుమార్తె, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బాగ్ లింగంపల్లిలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమకారుల ఆత్మగౌరవ సభలో కవిత మాట్లాడుతూ... ఉద్యమ సోయి లేని రేవంత్ రెడ్డి సీఎం కావడం తెలంగాణ చేసుకున్న దౌర్భాగ్యమని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాబోయే బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకపోతే ఊరుకోబోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ కోదండరామ్, ఆకునూరి మురళి వంటివారు రేవంత్‌తో కలవడంతోనే తాము కాంగ్రెస్‌ను నమ్మామని... కానీ రెండున్నరేళ్లుగా ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడటం ..మిగతా 2లో



## మామునూరు ఎయిర్‌పోర్టు పనులు

# ప్రారంభించండి

తెలంగాణ ఎయిర్‌పోర్టులకు అనుమతులు ఇవ్వండి

కేంద్రమంత్రి రామ్మోహన్‌కు సిఎం రేవంత్ వినతి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం)**

వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు పనులు త్వరగా ప్రారంభించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ముఖ్యమంత్రి భేటీ ..మిగతా 2లో

# కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో రేవంత్ భేటీ



గాంధీసరోవర్ ప్రాజెక్ట్ శంకుస్థాపనకు ఆహ్వానం

రక్షణ భూముల బదలాయింపు చేయాలని వినతి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం)**

మూసీ పునరుద్ధరణలో భాగంగా హైదరాబాద్‌లో నిర్మించబోతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు హాజరు కావాలని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. అలాగే ఈ ప్రాజెక్టుకు అవసరమైన రక్షణ భూములను బదలాయించాలని వేడుకున్నారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. గురువారం ఉదయం దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఫిబ్రవరి చివరి వారంలో నిర్వహించే గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈసా.. మూసీ నదుల సంగమ స్థలంలో కార్యక్రమం చేపడుతున్నట్లు రక్షణ మంత్రికి సీఎం వివరించారు. 1948 ఫిబ్రవరిలో మహాత్ముని చితభస్మాన్ని ఈసా.. మూసీ సంగమ స్థలిలో నిమజ్జనం చేశారని కేంద్ర మంత్రికి తెలిపారు. మూసీ పునరుజ్జీవ ..మిగతా 2లో

## నేడే మున్సిపల్ ఎన్నికల

# ఓట్ల లెక్కింపు

మరికొన్ని గంటల్లో తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తిచేసిన ఈసీ

శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి జరగనున్న ఓట్ల లెక్కింపు

లెక్కింపు, ఫలితాల వెల్లడి ప్రక్రియపై అధికారులకు ఈసీ దిశానిర్దేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం)**

మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన ఓటర్ల తీర్పు ఇవాళ వెల్లడి కానుంది. ఉదయం 8 గంటల 123 కేంద్రాల్లో లెక్కింపు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీల్లో 28 లక్షల 4వేల 274 ఓట్లు 7 కార్పొరేషన్లలో లక్ష 5 వేల 132 ఓట్లు లెక్కించాల్సి ఉంది. స్ట్రాంగ్ రూముల్లో 16 వేల 31 బ్యాలెట్ బాక్సుల్లో ఓట్లను భద్రపరిచారు.

నోటా, చెల్లని ఓట్ల వివరాలు నమోదు : ఓట్ల లెక్కింపు ప్రక్రియ, ఫలితాల వెల్లడికి సంబంధించిన మార్గదర్శకాలపై అధికారులకి రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ..మిగతా 2లో





## నాపై కేసులు పెట్టినా

# వెనక్కి తగ్గను

రైతుల కోసం పోరాడుతా మోదీపై రాహుల్ ఫైర్

నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు చేసిన రాహుల్ గాంధీ- తనపై కేసులు పెట్టినా, ప్రివిలేజ్ మోషన్ దాఖలు చేసినా వెనక్కితగ్గనని వెల్లడి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం)**

ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. తనపై కేసులు పెట్టినా, ప్రివిలేజ్ మోషన్ దాఖలు చేసినా తాను పట్టించుకోనని అన్నారు. తాను దేశ రైతుల కోసం పోరాడుతానని తెలిపారు. అలాగే భారత్- అమెరికా ట్రేడ్ ద్వారా ప్రధాని మోదీ దేశాన్ని, రైతులను ..మిగతా 2లో



2లో..

## భారత్‌కు వస్తేనే

# పిటిషన్‌ను పరిశీలిస్తాం

విజయ్ మాల్యాకు బాంబే హైకోర్టు షాక్

విదేశాలకు పరారైన ప్రముఖ వ్యాపారవేత్త విజయ్ మాల్యాకు బాంబే హైకోర్టులో ఎదురుదెబ్బ

ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను పరిశీలించేందుకు కోర్టు నో!

# తెలంగాణ వచ్చినా ఉద్యమకారుల కుటుంబాలకు అన్యాయం: కవిత

**మొదటి పేజీ తరువాయి...**

లేదని కవిత విమర్శించారు. బడ్జెట్ లో హామీలకు సంబంధించిన నిర్ణయాలు లేకపోతే కోదండరామ్ ను ప్రశ్నిస్తామని హెచ్చరించారు. త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ పెడతామని కవిత ప్రకటించారు. అది పక్కా రాజకీయ పార్టీ కాదని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే పార్టీ అని స్పష్టం చేశారు. సహనశీలత లేకపోవడం, అహంకారం కారణంగానే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని, మంచితనం, భోళాతనం తెలంగాణ తత్వమని చెప్పారు. అవి కోల్పోతే మనల్ని మనం కోల్పోయినట్టేనని అన్నారు. ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల వైపే ధర్మం ఉందని, వారి కోసం పోరాటం చేస్తామని కవిత ప్రకటించారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో తెలంగాణ బిడ్డలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జయశంకర్ సార్ విగ్రహం కేబీఆర్ పార్క్‌లో లేదా ట్యాంక్ బండ్‌పై పెట్టాలని అప్పట్లో మున్సిపల్ శాఖ మంత్రిని ఎన్నోసార్లు అభ్యర్థించినా సాధ్యం కాలేదని అన్నారు.



# భారత్‌కు వస్తేనే పిటిషన్‌ను పరిశీలిస్తాం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం)**

బ్యాంకు రుణాలు ఎగవేసి భారత్ నుంచి పారిపోయిన ప్రముఖ వ్యాపారవేత్త విజయ్ మాల్యాకు బాంబే హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుల (ఎఫ్ఈఓ) చట్టానికి వ్యతిరేకంగా విజయ్ మాల్యా దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించబోమని బాంబే హైకోర్టు వెల్లడించింది. పరారీలో ఉన్న విజయ్ మాల్యా భారత్‌కు తిరిగి వచ్చే వరకు ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను పరిశీలించేది లేదని స్పష్టం చేసింది.



**భారత్‌కు తిరిగి రావాల్సిందే : బాంబే హైకోర్టు**

"పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుడు విజయ్ మాల్యా మొదట భారత్‌కు తిరిగి రావాలి. ఆ తర్వాత మేము వెంటనే అతని పిటిషన్‌ను విచారించడం ప్రారంభిస్తాం. మాల్యా తిరిగి రాకపోతే మేము ఈ పిటిషన్‌ను ఎందుకు విచారించాలి? దీని వల్ల ఏమి సాధిస్తాం." అని బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ గౌతమ్ అంఖద్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది.

**కేంద్రం వైఖరి ఇదే**

అలాగే మాల్యా విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా అదే వైఖరిని తీసుకుంది. విజయ్ మాల్యా భారత్‌కు తిరిగి రావాలని కోరుతున్నామని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హైకోర్టుకు తెలిపారు. మాల్యా అభిప్రాయాలు ఏమిటో తెలుసుకోవాలనుకుంటున్నామని అన్నారు. మాల్యా రుణాలు తీసుకున్నట్లు ఒప్పుకున్నారని, ఆ లోన్లను అతను ఎప్పుడు, ఎలా తిరిగి చెల్లిస్తారో వంటి విషయాలను తెలియజేయాలని కోరారు. మాల్యా అభిప్రాయాలను తాము వినడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

**మాల్యా తరఫు న్యాయవాది ఏమన్నారంటే?**

మాల్యా తరఫున హైకోర్టుకు హాజరైన సీనియర్ న్యాయవాది అమిత్ దేశాయ్ తన క్లయింట్ ప్రస్తుతం లండన్‌లో ఉన్నారని కోర్టుకు తెలియజేశారు. పిటిషనర్ భౌతికంగా హాజరు కాకుండానే ఇటువంటి పిటిషన్లపై గతంలో విచారణలు జరిగాయని కోర్టుకు గుర్తు చేశారు. "మా క్లయింట్ విజయ్ మాల్యా తన ఆస్తులను అమ్మడం ద్వారా అప్పులకు వడ్డీని చెల్లించవచ్చు. కానీ ఆయన అన్ని ఖాతాలు, ఆస్తులు దర్యాప్తు సంస్థ అదుపులో ఉన్నందున నిస్సహాయంగా ఉండిపోయాం. అందువల్ల మా అభిప్రాయాలను వినాలని కోరుతూ మేము మరొక పిటిషన్ దాఖలు చేశాం. అది హైకోర్టులో పెండింగ్‌లో ఉంది." అని అమిత్ దేశాయ్ బంబే హైకోర్టుకు తెలిపారు.

**విదేశాలకు పరారైన వారు ఇక్కడ పిటిషన్ వేయకూడదు : బాంబే హైకోర్టు**

అయితే బాంబే హైకోర్టు ధర్మాసనం ఈ వ్యాఖ్యలతో ఏకీభవించలేదు. ఆర్థిక మోసాల కారణంగా విదేశాలకు పారిపోయిన వారు ఇక్కడ పిటిషన్ వేయకూడదని పేర్కొంది. మాల్యా ఎప్పుడు భారత్‌కు వస్తున్నారో ముందు తమకు చెప్పాలని, అప్పుడే పిటిషన్‌ను పరిశీలిస్తామని స్పష్టం చేసింది. ఈ విషయంపై మాల్యా నుంచి సంతృప్తికరమైన సమాధానం వచ్చే వరకు ఎటువంటి చట్టపరమైన ప్రక్రియను నిలిపివేయబోమని తెలిపింది.

విజయ్ మాల్యాను యూకే నుంచి ఇండియాకు తీసుకువచ్చే ప్రక్రియ చివరి దశలో ఉందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా బాంబే హైకోర్టుకు తెలిపారు. అందువల్ల బ్రిటిష్ కోర్టుల్లో ఈ చట్టపరమైన ప్రక్రియను మాల్యా దుర్వినియోగం చేసే అవకాశం ఉందని, అందుకే ఆయన దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను కొట్టివేయాలని కేంద్రం తరఫున కోరారు. "అతను (మాల్యా) ముందు భారత్‌కు రావాలి. ఆ తర్వాత లోన్లు చెల్లించాల్సిన బాధ్యత ఆయనపై ఉందా లేదా అనేది తెలుస్తుంది. మాల్యా దేశ చట్టాన్ని విశ్వసించట్లేదు." అని తుషార్ మోహతా వ్యాఖ్యానించారు.

2016 నుంచి యూకేలో నివసిస్తున్న మాల్యా, బాంబే హైకోర్టులో రెండు పిటిషన్లు వేశారు. తనను పారిపోయిన ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఒక పిటిషన్ దాఖలు చేశారు. 2018 ఎఫ్ఈఓ చట్టం రాజ్యాంగ చెల్లుబాటును ప్రశ్నిస్తూ మరొక పిటిషన్ వేశారు. ఈ క్రమంలో ఈ పిటిషన్లను పరిశీలించేదే లేదని బాంబే హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. ఫిబ్రవరి 18న జరిగే తదుపరి విచారణలో పరారీలో ఉన్న విజయ్ మాల్యా ఎప్పుడు దేశానికి తిరిగి వస్తారనే విషయాన్ని తెలియజేయాలని మాల్యా తరఫు న్యాయవాదులకు ఆదేశాలు జారీ చేసింది.

# మామునూరు ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించండి

**మొదటి పేజీ తరువాయి...**

అయ్యారు. రాష్ట్రంలో నాలుగు కొత్త ఎయిర్‌పోర్టుల అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, సహాయం కోరారు. భేటీలో మామూనూరు , కొత్తగూడెం, అంతర్గాం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు సంబంధించిన పలు అంశాలు చర్చకు వచ్చాయి. మామూనూరు విమానాశ్రయానికి భూ సేకరణ పూర్తి కావడంతో, అవసరమైన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వినతి చేశారు. అలాగే, కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ కోసం పాల్వంచలో స్థలం గుర్తించినందున, ఆబ్‌స్టక్షన్ లిమిట్ సర్వే, ఫీజిబిలిటీ స్టడీలు త్వరగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్గాం ఎయిర్‌పోర్ట్ కోసం ప్రత్యామ్నాయ స్థలం గుర్తించినట్లు తెలిపిన సీఎం.. వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కోరారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ విషయంలో అదనంగా 249.82 ఎకరాల భూమి కేంద్ర ప్రభుత్వానికి సిద్ధంగా ఉందని సీఎం తెలియజేశారు. ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని ఒక సంవత్సరంలో పూర్తి చేసి, ఎయిర్‌బస్ సర్వీసులు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సిఎం వెంట ఎంపిలు కడియం కావ్య, మల్లు రవి తదితరులు ఉన్నారు.





# పదేళ్లు నేనే సీఎం.. నాకు పోటీ లేదు:

**మొదటి పేజీ తరువాయి...**

సమావేశాల్లో పూర్తి వివరాలతో చర్చిస్తామని సీఎం తెలిపారు. కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి ఈ వ్యవహారంలో వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాసినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని అన్నారు.

**రాజకీయ వ్యూహాలు, భవిష్యత్ ప్రణాళికలు**

2029లో దేశవ్యాప్తంగా 'జమిలి' ఎన్నికలు జరుగుతాయని రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, జూబ్లీహిల్స్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఎన్టీఆర్ జాతీయ నాయకుడని, ఆయనకు సరిహద్దులు లేవని కొనియాడారు. ఈ ప్రకటనను రాజకీయ వర్గాలు వ్యూహాత్మక ఎత్తుగడగా విశ్లేషిస్తున్నాయి.

# నేడే మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రారంభంకానుంది. ఆ తర్వాత బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లు లెక్కిస్తారు. పోలింగ్ కేంద్రం వారీగా 25 బ్యాలెట్ పత్రాలని ఒక బండిల్‌గా చేసి లెక్కింపు చేపట్టనున్నారు. ఒక్కో రౌండ్‌కు 40 కట్టలు అంటే వెయ్యి ఓట్లను కౌంటింగ్ టేబుల్‌కు పంపిస్తారు. ఓట్లను ఏజెంట్లకు చూపించి అభ్యర్థుల వారీగా ట్రేలో వేస్తారు. అభ్యర్థులకు వచ్చిన ఓట్లను 100 చొప్పున బండిల్ చేస్తారు. రౌండ్లు, టేబుళ్ల వారీగా అభ్యర్థులు నోటా, చెల్లని ఓట్ల వివరాలు నమోదు చేసి చివరకి ఫలితాలు ప్రకటించనున్నారు.

**వారికి మాత్రమే అనుమతి**

ఓట్ల లెక్కింపు కోసం సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లని రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇచ్చింది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 సెక్షన్ అమల్లో ఉంటుంది. కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, అభ్యర్థులు, వారి ఏజెంట్లకు మాత్రమే ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని ఎస్ఈసీ స్పష్టంచేసింది. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తులకు కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి లేదని తెలిపింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎస్ఈసీ, డీజీపీ, కలెక్టర్ల కార్యాలయాల్లో ఉన్నతాధికారులు పరిశీలించనున్నారు.

నిన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పట్టణాలు, నగరాలన్నీ కలిపి 73.01 శాతం పోలింగ్ నమోదైంది. మున్సిపాలిటీల్లో 75.88, కార్పొరేషన్లలో 66.05 శాతం మంది ఓట్లు వేశారు. మున్సిపాలిటీల్లో అత్యధికంగా చౌటుప్పల్‌లో 91.91 శాతం, అతి తక్కువగా నందికొండలో 59.68 శాతం పోలింగ్ నమోదైంది. చౌటుప్పల్‌తో పాటు చండూరు, జిన్నారం, పోచంపల్లి మున్సిపాలిటీల్లో 90 శాతానికిపైగా ఓటర్లు ఓటు వేశారు.

**మహిళల ఓటింగ్ ఎక్కువ**

46 మున్సిపాలిటీల్లో 80 శాతం, 51 మున్సిపాలిటీల్లో 70 శాతం, 15 మున్సిపాలిటీల్లో 60 శాతం దాటింది. రెండు కార్పొరేషన్లలో పోలింగ్ 70 శాతానికి పైగా, నాలుగింటిలో 60 శాతానికి పైగా నమోదైంది. కార్పొరేషన్లలో నల్గొండలో 77.36 శాతం, కొత్తగూడంలో 74.52, రామగుండంలో 69.32, మహబూబ్‌నగర్‌లో 67.73, మంచిర్యాలలో 64.90, కరీంనగర్‌లో 62.98, నిజామాబాద్‌లో 59.12 శాతం పోలింగ్ జరిగింది. పట్టణాలు, నగరాల్లో పురుషుల కంటే మహిళలు ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నింటిలో కలిపి పురుషులు 72.63 శాతం ఓట్లేయగా, మహిళలు 73.39 శాతం మంది ఓటు వేశారు.

**ఎస్ఈసీ రాణికుముదిని దిశానిర్దేశం**


రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీల్లోని 2 వేల 582 వార్డుల్లో 13 లక్షల 61 వేల 285 మంది పురుషులు, 14 లక్షల 42 వేల 751 మంది మహిళలు, 238 మంది ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేశారు. ఏడు కార్పొరేషన్లలో 4 లక్షల 90 వేల 544 మంది పురుషులు, 5 లక్షల 14 వేల 475 మంది మహిళలు, 113 మంది ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేశారు. పోలింగ్ సరళిని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఎస్ఈసీ రాణికుముదిని, సీడీఎంఏ కార్యాలయంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి టీకే శ్రీదేవి నిరంతరం పర్యవేక్షించి, క్షేత్రస్థాయిలో అవసరమైన విషయాలను ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారు.

# కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో రేవంత్ భేటీ

**మొదటి పేజీ తరువాయి...**

ప్రాజెక్టులో భాగంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించారు. బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ చిహ్నంగా నిలపనున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు.అంతకు ముందు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలు, పరిపాలన అంశాలపై

పార్టీ పెద్దలతో చర్చించారు. దావోస్ పర్యటన, హార్వర్డ్ శిక్షణ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన విషయాలను వివరించారు. రేవంత్ రెడ్డి కొందరు కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను వారి దష్టికి తీసుకెళ్తారని అధికార వర్గాలు తెలిపాయి. పార్లమెంటుకు వెళ్లి ఎంపీలను కలిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు.



# నాపై కేసులు పెట్టినా వెనక్కి తగ్గను

**మొదటి పేజీ తరువాయి...**

అమ్మేశారని ఆరోపించారు. ఈ క్రమంలో మోదీని రైతు వ్యతిరేకిగా అభివర్ణించారు. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేతుల్లో నరేంద్ర మోదీ పగ్గాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో తాను మాట్లాడిన ఓ వీడియోను రాహుల్ పోస్టు చేశారు. "రైతుల జీవనోపాధిని హరించే లేదా దేశ ఆహార భద్రతను బలహీనపరిచే ఏ వాణిజ్య ఒప్పందం అయినా అన్నదాతలకు వ్యతిరేకమే. రైతు వ్యతిరేక మోదీ ప్రభుత్వాన్ని ఆహార సరఫరాదారుల ప్రయోజనాలపై రాజీ పడనివ్వం. నిన్న(బుధవారం) నేను పార్లమెంటులో నిజం మాట్లాడాను. మీకు (ప్రభుత్వానికి) నచ్చకపోతే అది వేరే విషయం. దేశం సత్యాన్ని అర్థం చేసుకోగలదు. నేను రైతులపక్షాన నిలబడతాను. అస్సలు వెనక్కి తగ్గను. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ, నేను రైతులకు అండగా ఉంటాం. వారిని అన్యాయం జరగనివ్వం. "

--రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

**రైతుల రక్తాన్ని ట్రంప్‌నకు మోదీ అమ్మేశారు : రాహుల్**

రైతులే దేశానికి పునాది అని రాహుల్ గాంధీ తెలిపారు. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా ప్రధాని మోదీ దేశంలోని పత్తి, సోయాబీన్స్, యాపిల్, పండ్ల రైతులను అమ్మేశారని ఆరోపించారు. కొన్నేళ్లుగా విదేశీయులు దేశ వ్యవసాయ మార్కెట్‌ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, వారికి నరేంద్ర మోదీ ఈ ట్రేడ్ డీల్ ద్వారా ద్వారాలు తెరిచారని మండిపడ్డారు. ఇది నిజమని, ఈ విషయం మోదీకి కూడా తెలుసని విమర్శించారు. మోదీ తన మిత్రులైన అదానీ, అంబానీ, విదేశీ శక్తుల కోసం మొత్తం దేశ వ్యవసాయ మార్కెట్‌కు తలుపులు తెరుస్తారని ఆరోపించారు. మోదీ రైతు వ్యతిరేకి అని ఈ విషయం యావత్ దేశానికి, అన్నదాతలకు తెలుసని పేర్కొన్నారు.

విదేశీ వ్యవసాయ ఉత్పత్తులకు భారత మార్కెట్ ద్వారాలు తెరవడం దేశ ఆహార భద్రత, రైతుల జీవనోపాధిపై చేసిన ప్రత్యక్ష దాడిగా రాహుల్ అభివర్ణించారు. పత్తి, సోయాబీన్స్, జొన్నలు, పండ్ల రైతులు ఇప్పటికే ప్రమాదంలో ఉన్నారన్నారు. దేశంలోని 99.5 శాతం మంది పేద, సన్నకారు రైతులే ఉన్నారని వెల్లడించారు. వారు పండించే పంటలకు మద్దతు ధర ఉండదని, సబ్సిడీలు కూడా అందవని పేర్కొన్నారు. ఈ క్రమంలో దేశ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. అమెరికాలో వ్యవసాయం యంత్రాలను ఉపయోగించి చేస్తారని, వారికి ప్రభుత్వం భారీ సబ్సిడీలను అందిస్తుందన్నారు.

**'ఈ ట్రేడ్ డీల్ వల్ల దేశ రైతులు నష్టపోతారు'**

"ఈ ట్రేడ్ డీల్‌తో అమెరికన్ రైతులు ప్రయోజనం పొందుతారు. భారతీయ రైతులు నష్టపోతారు. ఈ ఒప్పందం గురించి రైతులను సంప్రదించలేదు. పార్లమెంటుకు పూర్తి సమాచారం ఇవ్వలేదు. ట్రేడ్ డీల్‌లోని వాస్తవానికి దేశానికి చెప్పలేదు. కొన్నేళ్లుగా రైతుల ఆదాయాన్ని డబుల్ చేస్తామని మోదీ సర్కార్ చెబుతోంది. ఇప్పుడు రైతుల ఆదాయం రెట్టింపు కాకపోవడమే కాకుండా, వారి భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడింది. నేను, కాంగ్రెస్ పార్టీ మా శక్తి మేరకు అన్నదాతలకు అండగా నిలుస్తాం. " అని రాహుల్ పేర్కొన్నారు.

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిర్లక్ష్యం కారణంగానే

# రాజేంద్రనగర్ జోన్‌ను హైదరాబాద్‌లో కలిపారు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి



విలేకరుల సమావేశంలో పాల్గొన్న నాయకులు

## బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆరోపణ

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ జోన్ ను సైబరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ లో కలుపాలని నెలన్నర రోజులుగా ఈ ప్రాంత ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నా ప్రభుత్వం రాజేంద్రనగర్ ను జీహెచ్ఎంసీ లోనే కలుపడం బాధాకరమని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి.కార్తీక్ రెడ్డి మండిపడ్డారు. ఈ విషయంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్నారు. గురువారం అత్తాపూర్ ఎస్ఎన్ఆర్ గార్డెన్స్ లో రాజేంద్రనగర్ మునిసిపాలిటీ మాజీ కో ఆప్షన్ సభ్యులు కొలన్ సుభాష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అధికార పార్టీలోకి వెళ్లింది నియోజకవర్గం ప్రజల ప్రయోజనం కోసమా.... లేక నష్టం చేయడానికా అని ప్రశ్నించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ లో విలీనం కావడం వల్ల ఈ ప్రాంతానికి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి ని కలసి వినతి పత్రం ఇచ్చినట్లు చెప్పుకుంటున్నారని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలలో ఎమ్మెల్యే మాట ను లెక్కచేయడం లేదని అర్థం అవుతుందన్నారు. దీనిపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నియోజకవర్గం ప్రజలకు సమాధానం చెప్పాలని, లేని పక్షంలో ప్రజా క్షేత్రంలో ఆయనను నిలదీసా బిమన్నారు. ప్రభుత్వ విలీన నిర్ణయాలను వెనక్కు తీసుకునేవరకు వదిలేది లేదని, నియోజవర్గంలోని అన్ని సంఘాలు, అసోసియేషన్లను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. రాజేం ద్రనగర్ నియోజకవర్గంలోని సర్కిళ్లను జీహెచ్ఎంసీ లో విలీనం చేయడం వల్ల రాజేంద్రనగర్ ఆస్థిత్వం దెబ్బతింటుందన్నారు. ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాల వల్ల రాజేంద్రనగర్, మహేశ్వరం నియోజకవర్గాలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. తమ ప్రజలు కట్టే పన్నులను తీసుకుని పోయి హైదరాబాద్ లో ఎం ఐఎం కు కట్టబెట్టె ప్రయత్నం చేస్తున్నారన్నారు. అవసరమైతే రాజేంద్రనగర్ జోన్ ను సైబరాబాద్ లో కలు పాలని కోర్టుకు కూడా వెళ్లడానికి వెనుకాడేది లేదన్నారు. విలేకరుల సమావేశంలో అత్తాపూర్, హైదర్ గూడ, మైలార్దేవుపల్లి డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు వనం శ్రీరాంరెడ్డి, చెట్టిగారి నరేందర్ రావు, ఎస్ వెంకటేశ్, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి, సీనియర్ నాయకులు రావుల జంగయ్య, నోముల రాము యాదవ్. అక్కెం రాఘవేందర్ యాదవ్, బండ రాజేశ్ యాదవ్, ముఖేశ్, జాలిగం చిత్తారి, బంగి శ్రీనివాస్, పి.జీవన్ దాస్, ఎడ్లకాడి సూర్యం, గుమ్మడి కుమార్, సదాల వెంకట్ రెడ్డి , మద్దెల ప్రేమ్ గౌడ్, వీర్లపల్లి నవీన్ కుమార్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ హేమా సుదర్శన్ జిల్లోజు

## జనావాసాల మధ్య ఉన్న మారుతి సుజూకి సర్వీస్ సెంటర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

**బుద్వేల్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం)**

ఉప్పర్పల్లి లో గల మారుత సుజూకి సర్వీస్ సెం టర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ హెమ సుదర్శన్ జిల్లోజు డిమాండ్ చేశారు. ఇదే విషయమై గురువారం రాజేంద్రనగర్ పోలీసులకు ఆమె పార్టీ కార్యకర్తలతో కలసి వెళ్లి ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదం జరిగిన ఉప్పర్పల్లిలోని మారుతి సుజూకి సర్వీస్ సెంటర్ లో కనీస అగ్నిమాపక భద్రత ప్రమాణాలు లేవన్నారు. సర్వీస్ సెంటర్ చుట్టు గల అపార్ట్మెంట్లలో ఐదు వేల మంది ప్రజలు నివాసం ఉంటున్నారన్నారు. సర్వీస్ సెంటర్ జనావాసాల మధ్య పెటుకోవడానికి అనుమతులు ఉన్నాయా.. అని ప్రశ్నించారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు మీర్జా బేగ్, రమ్య గౌడ్, ఇస్రత్ ఫాతిమా, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి

**బుద్వేల్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం)**

బుధవారం రాత్రి పిల్లర్ నెంబర్ 161 వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చింతల్మెట్ నివాసి సయ్యద్ ఉస్మాన్ (38) దుర్మరణం చెందాడు. వివరాలను అత్తాపూర్ పోలీసులు వెల్లడించారు. బుధవారం రాత్రి పనులు ముగించుకుని ఇం టికి వెళుతున్న సయ్యద్ ఉస్మాన్ ను ఆరాంఘర్ నుంచి వస్తున్న గుర్తు తెలియని అటో హైదర్గూడ పిల్లర్ నెంబర్ 161 వద్ద ఆటో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఉస్మాన్ తలకు తీవ్ర గాయాలైనాయి. అక్కడున్న వారు ఆయననను స్థానిక ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొం దుతు ఉస్మాన్ మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేసు న్నారు.

# రాజేంద్రనగర్‌లో దేశ వ్యాప్త సమ్మె విజయవంతం

**బుద్వేల్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం)**

రంగారెడ్డి జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలలో కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని సీఐటీయు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య ఆరోపిం చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తు గురువారం నిర్వహించిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను పురస్కరించుకుని సీఐటీయు రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కాటేదాన్ లో నిర్వహించిన నిరసన ర్యాలీ లో ఆయన సీఐటీయు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జె రుద్రకుమార్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ వీరయ్య మాట్లాడుతూ, కాటేదాన్ క్లస్టర్ లో నేటికి 12 గంటల పనిదినాలు కొనసాగుతున్నాయన్నారు. ఇక్కడ పనిచేసే కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం లేదని, కనీసం ఐడెంటిటీ కార్డులు కూడా ఇవ్వరన్నారు. కార్మికుల పేర్లను రిజిస్టర్ లో చూపకుండ, కైవైసీ లేకుండ పనులు చేయించుకుంటున్నారన్నారు. పారిశ్రామిక ప్రాంతాలలోనే కుటీర షెడ్లు ఏర్పాటు చేసి అందులో కార్మికులందరిని పెట్టి కార్మికులతో శ్రమ దోపిడి చేయించుకుం టున్నారన్నారు. రవాణ రంగ కార్మికులు ఎంవీ యాక్ట్ -2019 వల్ల అనేక ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కాలె రాజు, చుక్క మోహన్, బచ్చుల కూర స్వామి, పీసీకే భాస్కర్, బి వెంకటయ్య, కవిత, ఎన్ పార్వతి, ఎన్ జంగయ్య, మన్యం, కప్పెట రాజు తదితరులు పాల్గొన్నారు.

**కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా చేయడం బాధాకరం: పుస్తకాల నర్సింగ్ రావు :**

39 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా విభజించి కార్మికులకు మోసం చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరొక సారి ఆలోచించి ఆ నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని సీపీఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు అన్నారు. సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా బుద్వేల్ లో నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షులు ట్రంప్ తో ప్రధాని నరేంద్రమోడి విదేశీ విత్తన ఒప్పందం చేసుకోవడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. విదేశీ విత్తనాలైన మక్కా, సోయాబీన్, గోదుమలు మన దేశంలో సాగు చేయాలని ఒప్పందం చేసుకున్నారని, దేశీయ విత్తనాలు ఎం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె ఆనం ద్ గౌడ్, కన్యగారి లక్ష్మి, విజయానంద్ గౌడ్, జి.సత్యం, సదానంద్ గౌడ్, సయ్యద్ ఖాజ. పాండు, సలీం, తదితరులు పాల్గొన్నారు.



దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా కాటేదాన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న సీ ఐ టీ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య




బుద్వేల్ లో జరిగిన నిరసన ర్యాలీలో పాల్గొన్న సీపీఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహారెడ్డి

**పీవీ నర్సింహ్మారావు నుంచి మోడీ వరకు పెట్టుబడి దారులకు దాసోహం వనంపల్లి జైపాల్ రెడ్డి:**

భారత దేశంలో ఉత్పత్తులు చేసుకోండి.. లాభాలు పొందండి అనే విధానంలో నాటి ప్రధాన మంత్రి పీవీ నర్సింహ్మారావు నుంచి నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు పెట్టుబడి దారులకు వంత పాడుతున్నారని, రం గారెడ్డి జిల్లా మునిసిపల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయుసీ) రాష్ట్ర కార్యదర్శి వనం పల్లి జైపాల్ రెడ్డి ఆరోపించారు. మునిసిపల్ కార్మికులతో కలసి ఆరాంఘర్ చౌరస్తాలో రాస్తారోకో, ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కార్మికులకు అన్యాయం చేసే నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనుకకు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందు, జగన్, శంకర్, విక్రమ్, రాజు, ఈశ్వర్, ప్రకాశ్, సురేశ్, వెంకటేశ్, శేఖర్, బాబు, చంద్రమోహన్, గోపాల్, చాణక్య, మహేందర్, ఇ సాయిలు, ఎ రాజు, తదితరులు పాల్గొన్నారు.

**రాజేంద్రనగర్ ధర్యా చౌక్ వద్ద :**

ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం రాజేంద్రనగర్ ధర్నా చౌక్ వద్ద దేశ వ్యాప్త సమ్మెకు మద్దతు తెలుపుతు భోజన విరామ సమయంలో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఉద్యోగులందరికి పాత పెన్షన్ స్కీమ్ ను అమలు చేయాలన్నారు. పీఆర్సీ ని 51శాతం ఫిట్మెంట్ తో 2023 జూలై ఒకటవ తేదీ నుంచి అమలు చేయాలన్నారు. డీఏ బకాయిలను విడుదల చేయాలని, క్యాష్ లెస్ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను అమలు చేయాలని, పెం డింగ్ బిల్లులను విడుదల చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాలను భర్తీ చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రాజేంద్రనగర్ తాలుకా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఎం శ్రీనివాస్ యాదవ్, కో చైర్మన్ కె యాదయ్య ముదిరాజ్, విశ్రాంత మున్సిపల్ కమిషనర్ల సంఘం నాయకులు డి బాలయ్య , విశ్రాంత ఉద్యోగుల సంఘం సలహాదారులు జి.అంజయ్య గౌడ్, సి రవీందర్, వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ఆసోసియేషన్ కోశాధికారి ఎస్ కె నజీర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



ఆరాంఘర్ చౌరస్తాలో మున్సిపల్ కార్మికులతో కలసి ర్యాలీ నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి వనం పల్లి జైపాల్ రెడ్డి



రాజేంద్రనగర్ ధర్నా చౌక్ వద్ద బోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

# గగన్ పహాడ్, రాజేంద్రనగర్, కిస్మత్ పూర్, హిమాయత్ సాగర్ లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజేంద్రనగర్/బండ్లగూడ, ఫిబ్రవరి 12(ప్రభాత ఉదయం)**

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శుక్రవారం సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ పి హర్షవర్ధన్ తెలిపారు. సెక్షన్ పరిధిలో గలఇందిరా గాంధీ సొసైటీ సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించడానికి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 10:00 గంటల నుండి 13:00 గంటల వరకు హౌస్ సొసైటీ ఫీడర్ పరిధిలో వెంకటేశ్వర్ కాలనీ, శ్రీరామ్‌నగర్, లంబాడా బస్తీ & పారిశ్రామిక ప్రాంతం,మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 5:00 వరకుగోల్డ్ డ్రాప్ ఫీడర్ పరిధిలో సాయి కాలనీ, వెంకటేశ్వర కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, బసి రెడ్డి కాలనీ ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**రాజేంద్రనగర్ లో...**

రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వేసవి కార్యాచరణ ప్రణాళిక పనుల కింద మైనర్ నిర్వహణ , బలోపేతం పనుల కోసం ఎన్ఐఆర్ డి సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 01.30 గంటల వరకు మాణిక్యమ్మ కాలనీ, అపార్ట్, మసీదు ప్రాంతం రాజేంద్రనగర్ , పరిసర ప్రాంతాలు ఐ సి ఏ ఆర్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందన్నారు.మెయిన్ రియాడ్ రాజేంద్రనగర్, జూనియర్ కళాశాల ప్రాంతం ప్రభుత్వ కార్యాలయాలు రాజేంద్రనగర్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు.

**హిమాయత్ సాగర్ లో...**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శుక్రవారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ ఇంచార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్ తెలిపారు.

**కిస్మత్ పూర్ లో....**

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల



కొమ్మలను తొలగించటం, ఇతర నిర్వహణ పనుల కోసం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజ్ తెలిపారు. ఉదయం 10:00 గంటల నుండి. 13:00 గంటల వరకు గంధంగూడ సబ్-స్టేషన్ పరిధిలో గల వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ప్రస్తా నగర్, తిరుమల గార్డెన్, రాధ రీట్‌పర్స్ ఫేజ్-××, పావని హార్మోనీ విల్లాస్, బచ్‌పన్ స్కూల్, పాఠశాల, పాఠశాల , 14:00 గంటల నుండి. నుండి 17:00 గంటల వరకు కాళీ మందిర్ ఫీడర్ పరిధిలో సింధు లోయ, సంజ్ఞ గాంధీ నగర్, భవానీ కాలనీ, బైరాగిగూడ, శివ సాయి నగర్, సుబ్రహ్మణ్య కాలనీ, రంగా రెడ్డి కాలనీ, దత్తాత్రేయ కాలనీ, వాల్మీకోని, గంధంగూడ గృహాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 02:30 నుండి సాయంత్రం 05:30 వరకు. కిస్మత్‌పూర్ ఫీడర్ పరిధిలో కిస్మత్‌పూర్ గ్రామం, రాఘవేంద్ర కాలనీ, శివ సాయి కాలనీ, బాబమ్మ కాలనీ, మిత్రి కాలనీ, వినాయక నగర్, మారుతి కాలనీ, ఎస్సీ బస్తీ, శ్రీ కృష్ణ కాలనీ, విల్లా గ్రీన్, ఆద్య విల్లాలు, ఓ యెన్ ఎక్స్ విల్లాలు, గృహ శిల్పి, గిరిధారి అపార్ట్‌మెంట్ & హనుమాన్ ఆలయం మొదలైన వాటిపై ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 01:30 వరకు ప్రభావం చూపుతుంది. స్నేహిత హిల్స్ సబ్ స్టేషన్ పరిధిలో డాన్ బాస్కో ఫీడర్ లో మైఖేల్ కాలనీ, వినాయకనగర్, డిడి కాలనీ, కాళి మందిర్, ఎన్ఎఫ్సీ కాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయనగర్, అరుణోదయనగర్, సంధ్యానగర్, జి ఆర్ నగర్, మాచన్‌పల్లి ఎన్‌క్లేవ్ ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయా సెక్షన్ల ఇంజనీర్లు కోరారు

# కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక విధానాలను తిప్పికొట్టాలి

### ఐక్య పోరాటాల ద్వారానే లేబర్ కోడ్ లను వెనక్కి కొట్టాలి.. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులతో భారీ ప్రదర్శన

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం)**

కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాల ద్వారానే తిప్పి కొట్టాలని తద్వారనే 4 లేబర్ కోడ్ లను వెనక్కు వెళ్లకొట్టగలమని సిఐటియు జనగామ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, ఐఎన్టియుసి జిల్లా నాయకులు, టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ లు పిలుపునిచ్చారు. గురువారం కార్మిక సంఘాల దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా సిఐటియు, బిఆర్టియు, ఐఎన్టియుసి, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల కేంద్ర కమిటీల పిలుపులో భాగంగా జనగామ రైల్వే స్టేషన్ నుండి ప్రెస్టిన్ గ్రౌండ్ వరకు వందలాది మంది కార్మికు లతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభకు బిఆర్టియు జిల్లా అధ్యక్షులు వేముల నరసింగం, అంగన్వాడీ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా కార్యదర్శి బైరగోని అంజమ్, ఐఎన్టియుసి, ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి రాజమణి, బిఆర్టియు అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కోమల్ల ఎల్లమ్మలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, ఐఎన్టీయూసీ జిల్లా నాయకులు, టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ లు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాల రాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ, నూతన చట్టాలను చేసిందని మండిపడ్డారు. ఒక వైపున ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 12 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చిందని, చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, అదాని వంటి బడా పెట్టుబడిదారు లకు కట్టబెడుతుందన్నారన్నారు. అత్యంత ప్రమాదకరమైన చట్టాలు, అనగా కార్మికులను కట్టు బానిస లుగా మార్చే నాలుగు లేబర్ కోడ్ల ను తెచ్చి అమలు చేయడం, విద్యుత్తు సవరణ చట్టం, విత్తన బిల్లు, విబి జి రామ్ జి చట్టం, భీమా రంగంలోకి 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. అణు రంగం లోనికి ప్రైవేటు కంపెనీలకు అనుమతిస్తూ, అణు చట్టం చేసిందన్నారు. వీటికి వ్యతిరేకంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లను తీసుకు వచ్చిందన్నారు. నాలుగు కోడ్ ల వలన గతంలో 100 మంది కార్మికులు పని చేసే పరిశ్రమను మూసి వేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని, మార్చిన కోడ్ ల వల్ల ఆ సంఖ్యను 300కు పెంచారని వివరించారు. 300కు లోపు కార్మికులు పని చేసే కంపెనీ పై ప్రభుత్వానికి ఎలాంటి బాధ్యత ఉండదు, కార్మికులు సమ్మె చేసే హక్కును యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కును ప్రశ్నార్థకం చేస్తూ పర్మనెంట్ అనే విధానం లేకుండా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్ అనే విధానం తీసుకువచ్చి పని భద్రత లేకుండా చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా చికాకో నగరంలో 18 గంటల పనిని పెద్ద ఎత్తున కార్మికులు, కర్షకులు పోరాడి ఎనిమిది గంటల పనినీ సాధించుకుంటే ఇప్పుడు మోడీ ప్రభుత్వం 12 నుండి 16 గంటలకు పెంచి కార్పోరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా చట్టాలు తీసుకొస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతనంగా తీసుకొచ్చిన కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల బిజెపి ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నా శ్రీదేవి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బూడిద ప్రశాంత్, ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు తోటగోని రాధా, బిఆర్టియూ అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి అరుణ, సిఐటియు అంగన్వాడి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్రబెల్లి సంతోష, జిల్లా సహాయ కార్యదర్శి దడిగె పద్మ, అంగన్వాడి యూనియన్ టీఎన్జీవోస్ అనుబంధం జిల్లా అధ్యక్షురాలు స్వరూప రాణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉపేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ, ఐఎన్టియుసి జిల్లా కార్యదర్శి టి.మేరియా, ఉమారాణి, స్వప్న, స్వరూప, రమాదేవి, పద్మ, రేణుక, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కచ్చిగళ్ళ వెంకటేష్, గంగర బోయిన మల్లేష్ రాజ్, హమాలి యూనియన్ నాయకులు సోమన్న, నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మినారాయణ నాయక్




## మహిళ హక్కులు, భద్రత అనే అంశం సామాజిక బాధ్యత: సీనియర్ సివిల్ జడ్జి సౌజన్య

**పటాన్ చెరు, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం):**

మహిళ హక్కులు, భద్రతను సామాజిక బాధ్యతగా సమాజం స్వీకరించాలని సీనియర్ సివిల్ జడ్జి సౌజన్య పిలుపునిచ్చారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికార కేంద్రం ఆధ్వర్యంలో గురువారం బీరంగూడలోని శక్తి సదన్లో టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి కం డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యురాలు సౌజన్య మాట్లాడుతూ, మహిళల హక్కులు మరియు భద్రతకు సంబంధించిన అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోష్ చట్టం, పేరెంటల్ కేర్, డీవీ ఆక్ట్, సైబర్ క్రైమ్స్, సైబర్ ఫ్రాడ్స్, ఆర్థిక స్వావలంబన మరియు పోక్సో చట్టం వంటి అంశాలపై వివరించారు. అదేవిధంగా స్వధార్ గృహంలో ఉన్న ఇన్‌మేట్స్‌కు బీబీబీపీ (బేటీ బచావో బేటీ పడావో) ఎంపవర్‌మెంట్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శక్తి సదన్ ఇంచార్జి సుజాత, డి.ఎం.సి. పల్లవి, జి.ఎస్. విశాల, తదితర అధికారులు, సిబ్బంది మరియు






సమావేశంలో మాట్లాడుతున్న పానుగంటి పర్వతాలు

## ఏఐటీయుసీ రాజేంద్రనగర్ మండల కమిటీ

**బుద్వేల్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం) :**

రాజేంద్రనగర్ మండల ఏఐటీయుసీ గౌరవ అధ్యక్షుడుగా జి సత్యం, అధ్యక్షుడుగా ఎం డీ సలీం లు నియమితులైనారు. ఈ మేరకు గురువారం బుద్వేల్ లో గల సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యాలయం (ఏఆర్ దేవరాజ్ భవన్) లో జరిగిన ఏఐటీయుసీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న ఆ సంఘం రం గారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ఈ కమిటీ ని నియమించారు. ఏఐటీయుసీ రాజేంద్రనగర్ మండల ఉపాధ్యక్షులుగా సీహెచ్ నర్సిరెడ్డి, సయ్యద్ సర్దార్, ఎండీ సిద్దిక్, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ ఖాజా లు నియమితులైనారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించిన పానుగంటి పర్వతాలు పోరాడి సాదించుకున్న కార్మిక చట్టాలను యదావిధిగా అమలు చేయాలన్నారు. లేకుంటే మోడీ ప్రభుత్వానికి కార్మిక లోకం తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.

### జర్నలిస్టు సుందర్ రాజ్ కుటుంబానికి

# అండగా ఉంటాం

### మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లేపల్లి సోమిరెడ్డి

**పటాన్ చెరు ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం):**

రామచంద్రపురం మండల ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్టు సుందర్ రాజ్ అకాల మరణం పట్ల తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లేపల్లి సోమిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గత ముప్పై ఏళ్లుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన సుందర్ రాజ్ ఒక నిబద్ధత గల పాత్రికేయుడని ఆయన కొనియాడారు. వార్తల్లో నిజాయితీని, వృత్తిలో విలువలను పాటిస్తూ సుందర్ రాజ్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారని, ఆయన మరణం ఒక్క రామచంద్రపురం ప్రాంతానికే కాకుండా మొత్తం పాత్రికేయ రంగానికే పెద్ద నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. సత్యం కోసం పోరాడే ఒక గొంతు మూగబోవడం తనను ఎంతో కలచివేసిందని సోమిరెడ్డి పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో సుందర్ రాజ్ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మృతుని కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి బాధలో భాగస్వామినవుతానని ఈ సందర్భంగా సోమిరెడ్డి తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.






కార్పొరేటర్ ఎం సంగీత గౌరీ శంకర్ ను సన్మానిస్తున్న పుర ప్రముఖులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు

## కార్పోరేటర్ మోంద్ర సంగీతకు సన్మానం

**బుద్వేల్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం)**

ఐదేళ్ల పాటు కార్పోరేటర్ గా దిగ్విజయంగా పదవీ కాలం పూర్తి చేసుకున్న అత్తాపూర్ డివిజన్ కార్పోరేటర్ మోంద్ర సంగీత ను అత్తాపూర్ పుర ప్రముఖులు, వివిధ కాలనీలు, అపార్ట్మెంట్ అసోసియేషన్ల ప్రతినిధులు బుధవారం రాత్రి సన్మాణించారు. హైదర్ గూడలోని బీజేపీ కార్యాలయంలో ఈ సన్మాణ కార్యక్రమం జరిగింది. ఐదేళ్ల పాటు అత్తాపూర్ డివిజన్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కార్పొరేటర్ సంగీత నిరం తరం ప్రజల మధ్య ఉన్నారన్నారు. ఈ సంర్భంగా మోంద్ర సంగీత మాట్లాడుతు తనకు ఐదేళ్ల పాటు సహకరించిన బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు.







నిరసన తెలుపుతున్న కార్మిక సంఘా నాయకులు.

## కార్మిక వ్యతిరేకం విధానాలపై కార్మిక సంఘాలు నిరసన

### బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలను ఉప సంహరించుకోవాలి

### కార్మిక సంఘాలు డిమాండ్

**శేరిలింగంపల్లి : ఫిబ్రవరి 12,(ప్రభాత ఉదయం)**

కార్మిక వ్యతిరేకం విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వంపై కార్మిక లోకంలో కదం తొక్కాయి. దేశవ్యాప్తగా సార్వత్రిక సమ్మె పురస్కరించుకొని శేరిలింగంపల్లిలోని మియాపూర్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వివిధ కార్మిక సంఘాలు నిరసన చేపట్టాయి. ఐఎన్టీయూసీ నాయకులు సంజీవరెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేకం విధానం అవలంభిస్తుందని దుయ్యబట్టారు. నాలుగు విభాగాలుగా లేబర్ కోడ్ అమలు చేయడం వలన కార్మికులందరికీ తీవ్ర నష్టం జరుగుతుందని వాపోయారు. నూతన చట్టం వలన చేసిన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం యూనియన్ పెట్టుకోకపోవడం ఎనిమిది గంటలుగా ఉన్న పని విధానాన్ని 12 నుండి 13 గంటలు చేసే విధంగా ఉండటం యాజమాన్యాలకు అనుకూలంగా మారాయని ఆవేదన వ్యక్తి చేశారు. కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్ కలిగించాలని ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికులందరికీ 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు మున్సిపల్, వాటర్ బోర్డ్, ఎలక్ట్రిసిటీ కార్మికులు పాల్గొన్నారు. ఐఎన్టీయూసీ మోహన్ రెడ్డి, శ్రీదేవి, జయ నయం తోపాటు ఏటియుసి జిల్లా నాయకులు పర్వతాలు రామకృష్ణ చందు యాదవ్ శీను, రాములు, శేర్లింగంపల్లి సిఐటియు జోన్ కార్యదర్శి కొంగరి కృష్ణ జిల్లా నాయకులు మాణిక్యం శ్రీను పరమేష్ శాంతయ్య ఏఐసీటియు దానయ్య నారాయణ సుల్తానా బేగం రైతు సంఘం నాయకులు తుకారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు




### కార్మిక హక్కులను

# కాలరాస్తున్న మోడీ

### కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలి: సిఐటియు

**పటాన్ చెరు, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం):**

కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను రద్దుచేసి అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని సిఐటియు నాయకులు నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా రామచంద్రపురం ప్రాంతంలోని ఎక్స్ఎల్ క్రాఫ్ట్ పరిశ్రమ ముందు నిరసన తెలియజేశారు.ఈఎస్ఐ రామచంద్రపురం హాస్పిటల్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కంటే పూర్వమే ఆంగ్లేయుల పాలనకు అప్పుడున్నటువంటి పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను ఈరోజు కేంద్ర ప్రభుత్వం,మోడీ సన్నిహితుల కోసం పెట్టుబడిదారుల కోసం కార్మికులని బలి పశువులు చేస్తూ బానిసలుగా మార్చుతూ కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చారని అన్నారు. 1886లో బడా పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 8 గంటల పని దినం కోసం పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకుంటే ఈరోజు 12 గంటలు పని చేయాలని మోడీ ప్రభుత్వం నిస్సిగ్గుగా చెప్పడం దుర్మార్గమన్నారు.కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా,సమ్మె చేసే హక్కు లేకుండా, యజమాన్యాలు ఏది చెపితే అది చేయాలనే ఒక దుర్మార్గపు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికులని బలి పశువులుగా చేస్తున్నారని ఆవేదన చెందారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేయాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని,కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి అందరినీ పర్మనెంట్ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.లేదంటే రాబోయే కాలంలో మోడీ కార్మిక,ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళన,పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సురేష్, యాదయ్య,రామ్ రెడ్డి,రామ్ చందర్,పోచమ్మ,రామకృష్ణ, ముంతాజ్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ జోన్ జలమండలి చీఫ్ జనరల్ మేనేజరుకు సన్మానం

**బుద్వేల్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ డివిజన్ జలమండలి జనరల్ మేనేజరు గా పనిచేసిన ఎ ప్రభాకర్ రావు ప్రస్తుతం రాజేంద్రనగర్ జోన్ జలమండలి చీఫ్ జనరల్ మేనేజరు గా నియమితులు కావడం సంతోషకరమని జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పెండ్యాల సాయి మల్లిక్ అన్నారు. ప్రభాకర్ రావు ను గురువారం ఎర్రగడ్డ మేనేజరు ప్రేమ్ కుమార్ , బోరబండ మేనేజరు లెనిన్ లతో కలసి సన్మానించారు.




జలమండలి రాజేంద్రనగర్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ గా నియమితులైన ఎ ప్రభాకర్ రావును కలసి శుభాకాంక్షలు తెలుపుతున్న జలమండలి ఎంప్లాయిస్ అసోసియేషన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పెండ్యాల సాయి మల్లిక్

## కాంగ్రెస్ నాయకుడి కబంధ హస్తాల నుండి

# ప్రభుత్వ భూములను కాపాడిన హైడ్రా






### 2200 కోట్ల ప్రభుత్వ ఆస్తిని కాపాడిన హైడ్రా

### హైటెక్ సిటీలో

### 11 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం

### మొండికుంటను కాపాడుతూ హైడ్రా ఫెన్సింగ్

### చెరువు చుట్టూ ఆక్రమణల తొలగింపు

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12: (ప్రభాత ఉదయం)**

పూజలు దేవుడు పేరును అడ్డం పెట్టుకో 2200 ఎకరాలు ప్రభుత్వ భూమిని కబ్జా చేశాడు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడు. ప్రభుత్వ భూమి అయితే పార్టీతో ప్రమేయం లేకుండా కూల్చి వేతలకు ఉపక్రమించారు హైడ్రా అధికారులు. ఇది ఏదో మారుమూల గ్రామంలో జరిగింది అనుకుంటే కుంటలో కాలేసినట్టే హైటెక్ సిటీకి కూతవేటు దూరంలోని ఖానామెట్ లో జరిగింది. మాదాపూర్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు చేరువలో హైడ్రా భారీ ఆపరేషన్‌ను గురువారం మధ్యాహ్నం నిర్వహించింది. వందలాది తాత్కాలిక షెడ్డులను, పదుల సంఖ్యలో ఉన్న షాపులను తొలగించింది. మొండి కుంట ఆక్రమణలను తొలగించి హైడ్రా ఫెన్సింగ్ వేసింది. చెరువుతో పాటు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణలు తొలగించి 11 ఎకరాల భూమిని హైడ్రా కాపాడింది. 2200 ల కోట్ల ప్రభుత్వ ఆస్తిని హైడ్రా రక్షించింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామంలో హైడ్రా ఆపరేషన్ చేసింది. సర్వే నంబరు 53లోని మొండికుంటతో పాటు 55లోని ప్రభుత్వ భూమి ఎకరాలకొద్దీ ఆక్రమణలకు గురి అవుతోందని అక్కడి నివాసితులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి హైడ్రా క్షేత్ర స్థాయిలో విచారించింది. దాదాపు 11 ఎకరాలు కబ్జాకు గురైనట్టు హైడ్రా అధికారులు గుర్తించారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఆలయాన్ని హద్దుగా చూపించి కబ్జాదారులు ఆక్రమణలకు పాల్పడినట్టు అధికారులు నిర్ధారించారు. ఆలయం హద్దుగా పలు షాపులు, మెకానిక్ షెడ్డులు, ఐరన్ స్టీల్ షాపు ఇలా పలు రకాల షెడ్డులు వేసి వ్యాపారాలు చేస్తున్నట్టు గుర్తించారు. 30కి పైగా ఉన్న షాపుల ద్వారా నెలకు లక్షల్లో అద్దెలు వసూలు చేస్తున్నారు. మొండికుంటతో పాటు అక్కడ ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణలపై జనవరి 31న హైడ్రా విచారణ కూడా చేపట్టింది. రెవెన్యూ అధికారులతో పాటు కబ్జాలకు పాల్పడిన వారు కూడా ఈ సమవేశంలో పాల్గొన్నట్లు అధికారులు వివరించారు. వారి సమక్షంలోనే ఆక్రమణలు జరిగినట్టు రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. అలాగే ఎన్ ఆర్ ఎస్ సీ శాటిలైట్ చిత్రాలను పరిశీలించి కూడా ఆక్రమణలు జరిగినట్టు నిర్ధారించారు. ఇదే విషయాన్ని కబ్జాదారులకు తెలియజేయడం జరిగింది. వారికి కొంత సమయాన్ని ఇచ్చి గురువారం హైడ్రా ఆక్రమణలను తొలగించే పనిని చేపట్టింది. వందల సంఖ్యలో ఉన్న తాత్కాలిక షెడ్డులను భారీ బందోబస్తు మధ్య హైడ్రా తొలగించింది. ఈ ఆక్రమణలు తొలగించిన సందర్భంలో అక్కడ స్థానికులు పెద్ద మొత్తంలో వచ్చి హైడ్రా చర్యలను అభినందించారు. మొండికుంట చెరువును కాపాడినందుకు అక్కడ స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు తొలగించిన చోట పార్కులను అభివృద్ధి చేయాలని స్థానికులు ఈ సందర్భంగా హైడ్రా అధికారులను కోరారు. అలాగే చెరువును కూడా అభివృద్ధి చేసి సుందరీకరించాలని స్థానికులు అధికారులను కోరారు.




## పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహణ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12(ప్రభాత ఉదయం):**

జిల్లా లోని జనగాం, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ లకు సంబందించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ కి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.నేడు జరగనున్న మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పైన సంబంధిత అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం గూగుల్ మీటింగ్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపు ఉదయం 8 గంటలకు ప్రారంభం అయ్యే ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నియమావళి ప్రకారం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించాలన్నారు. లెక్కింపు ప్రక్రియలో ప్రతి దశను స్పష్టంగా అమలు చేసే విధంగా అధికారులు, రిటర్నింగ్ అధికారులు (ఆర్ఓ), సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్ఓ), కౌంటింగ్ సూపర్వైజర్లు సిబ్బందికి ముందస్తుగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. లెక్కింపు కేంద్రం వద్ద మూడు స్థాయిల లో భద్రతా ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో మొత్తం ప్రక్రియ కొనసాగుతుందని అభ్యర్థులు, వారి ఎన్నికల ఏజెంట్లకు గుర్తింపు కార్డుల ఆధారంగా ప్రవేశం కల్పించేలా చూడాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ను అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలోనే తెరవాలన్నారు. లెక్కింపు ప్రక్రియలో మొదటగా పోస్టల్ బ్యాలెట్ పేపర్లను లెక్కింపు ఉంటుందని, చెల్లుబాటు అయ్యే ఓట్లను, చెల్లని ఓట్ల లను వేరుచేయాలనీ, అన్ని నిబంధనల ప్రకారం పరిశీలించిన అనంతరం మాత్రమే పోస్టల్ ఓట్లను లెక్కలో చేర్చలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు అనంతరం, పోలింగ్ కేంద్రాల్లో వినియోగించిన బ్యాలెట్ బాక్సులను అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో తెరిచి లెక్కింపు ప్రారంభించాలన్నారు. కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసేలా అధికారులు వారి విధులను సక్రమంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ వీసీ లో ఆర్డివో లు, మాస్టర్ ట్రైనర్లు, ఆర్వో లు, ఏ ఆర్వో లు, కౌంటింగ్ సూపరవైజర్ లు, కౌంటింగ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.



కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

## స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు ఏర్పాటు పూర్తి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12(ప్రభాత ఉదయం):**

స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ గురువారం సందర్శించి ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు. స్టేషన్ ఘనపూర్ లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ వద్ద ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.కౌంటింగ్ హాల్స్ నిర్మాణం, టేబుల్ ప్లానింగ్, అభ్యర్థులు ఏజెంట్ల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ పర్యవేక్షణ, బ్యారికేడింగ్, ప్రవేశఉనిష్క్రమణ మార్గాల నిర్వహణ, విద్యుత్ మరియు ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చించి అవసరమైన సూచనలు చేశారు. కౌంటింగ్ ప్రక్రియ ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ఎన్నికలలో అత్యంత కీలక దశ కావున భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ, పారదర్శకతతో కౌంటింగ్ నిర్వహించాలని సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, స్టేషన్ ఘనపూర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మరమ్మతులు, లీకేజీలు పూర్తి.. నీటి సరఫరా పునరుద్ధరణ

### రికార్డు స్థాయిలో 36 గంటల్లో మరమ్మతులు పూర్తిలి

### అధికారులు, సిబ్బందిని అభినందించిన ఎండీ అశోక్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 12(ప్రభాత ఉదయం)**



హైదరాబాద్ నగరానికి తాగునీరు సరఫరా చేసే మంజీరా ఫేజ్-2 లోని కలాబ్ గూర్, పటాన్‌చెరులో పాతబడిన హెచ్‌టి (హై టెన్షన్) ఎలక్ట్రికల్ ప్యానెల్స్‌ను తొలగించి, వాటి స్థానంలో కొత్త ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసారు. అలాగే అమీన్‌పూర్ ఎక్స్‌రోడ్ నుండి మాదీనగూడ వరకు పైప్‌లైన్‌లో ఏర్పడిన లీకేజీలను అరికట్టి, అవసరమైన చోట్ల ఎంఎస్ బ్యారెల్స్‌ను మార్పిడి చేస్తూ మరమ్మతు పనులు పూర్తిచేసారు. ఈ పనులు చేపట్టడానికి మైక్రో లెవెల్ ప్లానింగ్ అమలు చేశారు. తగిన యంత్రాలు, కార్మికుల సాయంతో జలమండలి అధికారులు, సిబ్బంది రికార్డు స్థాయిలో 36 గంటల్లో పూర్తి చేశారు.మొదటగా కలబ్‌గూర్ నుంచి 'రా వాటర్' కూడా ఉదయం 10.30 గంటలకు సరఫరా చేయడం ప్రారంభించారు. ఫిల్టరేషన్ తర్వాత సాయంత్రం 6 గంటల సమయంలో పటాన్‌చెరుకు మంజీరా జలాలు చేరాయి. అక్కడి నుంచి హైదర్ నగర్ వరకు నీటి సరఫరా పునరుద్ధరిస్తారు. లీకేజీ మరమ్మతులు రికార్డు స్థాయిలో 4 గంటల ముందే పూర్తి చేసి, సరఫరా పునరుద్ధరించిన అధికారులు, సిబ్బందిని ఎండీ అశోక్ రెడ్డి అభినందించారు.



టేబుల్ టెన్నిస్ డబుల్స్ లో విజయం సాధించి ట్రోఫీ ని గెలుచుకున్న మంగళ్ దీప్ టూటి, సువర్ణ రాణి లు

## ఐసీఏఆర్ సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్‌లో రాణించిన ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు

**బుద్వేల్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం)**

సికింద్రాబాద్ రైల్వే గ్రౌండ్స్ లో ఈ నెల 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరుగుతున్న ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసీఏఆర్) సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్ లో రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐఐఆర్ఆర్) శాస్త్రవేత్తలు రాణించారు. ఆ సంస్థకు చెందిన మంగల్ దీప్ టూటి, సువర్ణరాణి లు టేబుల్ టెన్నిస్ డబుల్స్ లో ప్రథమ స్థానంలో నిలిచారు. వారికి నిర్వాహకులు గోల్డ్ మెడల్స్ తో పాటు ట్రోఫీ లను బహుకరించి అభినందించారు.



సుంకర రామ్మోహన్ రావు ను సన్మానిస్తున్న శ్రీ శివ సాయి కాలనీ ప్రజలు

## సీడబ్ల్యుఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు సుంకర రామ్మోహన్ రావుకు సన్మానం

**బుద్వేల్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం)**

కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇం డియా(సీఐటీయు) జాతీయ ఉపాధ్యక్షులు గా నియమితులైన సుంకర రామ్మోహన్ రావు ను గురువారం బుద్వేల్ శ్రీ శివసాయి కాలనీ సభ్యులు సన్మాణించారు. కాలనీ కి చెందిన సుంకర రామ్మోహన్ రావు సీఐటీయు లో బుద్వేల్ భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యునిగా చేరి అం చెలంచెలుగా జాతీయ స్థాయికి ఎదిగారన్నారు. సీఐటీయు రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శిగా, భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రెండు పర్యాయాలు భవన నిర్మాణ కార్మిక సంఘానికి రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసారని గుర్తు చేసుకున్నారు. నేడు కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కు జాతీయ ఉపాధ్యక్షుడు కావడం సంతోషకరమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని కోరుకుం టున్నామన్నారు. సుంకర రామ్మోహన్ రావు ను సన్మానించిన వారిలో శ్రీ శివసాయి కాలనీ హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి పి వినోద్ కుమార్, కోశాధికారి ఎస్ వెంకటేశ్, సభ్యులు ఎల్ శేషగిరి రావు, జి యాదగిరి, ఠాకూర్ కిషన్ సింగ్, ఎ భీమయ్య, విశాల్ వైధ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ స్వయంభూః అన్నపూర్ణేశ్వరి అరణేశ్వర దేవాలయం బ్రహ్మోత్సవాలు గోడపత్రిక ఆవిష్కరణ

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12(ప్రభాత ఉదయం)**



ధరూర్ మండలం కోతులగిద్ద గ్రామంలో జరుగు శ్రీశ్రీశ్రీ స్వయంభూః అన్నపూర్ణేశ్వరి అరణేశ్వర దేవాలయం వారి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు.ఈనెల 14 నుంచి 16వ తేది వరకు నిర్వహించు బ్రహ్మోత్సవం (జాతర) గోడ పత్రికలను గురువారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోవిందమ్మ కే రంగన్న, ఉప సర్పంచ్ వాసుదేవ్, ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు మాట్లాడుతూబ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 14వ తేదిన శనివారం ఆలయం వద్ద స్వామి వారి ద్వజారోహణము, అంకుర్పాణము, రుద్రాభిషేకం కార్యక్రమాలు, ఈనెల 15న ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు స్వామి వారి రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 30న సోమవారం మధ్యాహ్నం శివపార్వతుల అఖండ భజనలు, అన్నదాన కార్యక్రమాలు, స్వామి వారి పల్లకి సేవా తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.పూర్వము అశ్వకముని రామేశ్వరంకు బయలుదేరుతూ కోతులగిద్ద గ్రామానికి దక్షణ దిశకు ఉన్న పర్వతం పైన విశ్రమించెను, అని ఆ మునేశ్వరునికి స్వప్నములో పరమశివుడు దర్శనము ఇచ్చి ఈ పర్వతము పై ఉద్భలింగంగా ఉద్భవించాడని, ఇక్కడ ఆరణేశ్వర స్వామిని భక్తి శ్రద్ధలతో పూజించిన వారికి ఆయురారోగ్యాలతో పాటు సంతాన ప్రాప్తి సకల కార్యసిద్ధి ప్రాప్తించుననని చరిత్ర చెపుతోందన్నారు. కోతులగిద్ద, మార్లబీడు, అల్వాలపాడు, జాంపల్లి, కొత్తపాలెం, ర్యాలంపాడు, తుమ్మలచేరువు, మైలగడ్డ గ్రామ ప్రజలు ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# గద్వాలలో హంగ్...?

**హస్తం, కారు, కమలం మధ్య తీవ్ర పోటీ**

**స్వతంత్రులకు యమ క్రేజి**

**పీఠం ఎక్కాలంటే పొత్తు పెట్టుకోక తప్పదు**

**కొత్త కౌన్సిలర్ ఎవరో.. కోటలో పాగా ఎవరిదో..**


**అభ్యర్థుల్లో.. వార్డు ప్రజల్లో నరాలు తెగే ఉత్కంఠ..**

**ఒకరోజు గ్యాప్ రావడంతో ఎక్కడ చూసినా ఇదే చర్చ..**

**ఎన్నికల లెక్కింపుకు అధికారులు సిద్ధం..**

**ఉదయం ఏడు గంటలకు ఆట మొదలు..**

**కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా సర్వే ఫలితాలంటూ సోషల్ మీడియాలో చక్కర్లు**



కౌన్సిలర్ గా ఎవరు వస్తారో.. చైర్మన్ స్థానాన్ని ఏ పార్టీ అందుకుంటుందో.. చైర్మన్ గా తెరమీదికి వచ్చేది ఎవరో.. ఓటరన్న తీర్పు ఎవరివైపో.. ఎన్నికల లెక్కింపుకు ఒక్కరోజు గ్యాప్ రావడంతో ప్రతివార్డులో ఇదే చర్చ జరుగుతుంది. మరోవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ లు కూడా తుది ఫలితాల కోసం ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నాయి.

**ఊరిస్తున్న ఫలితాలు..**

బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఎవరికి వారు సైలెంట్ గా తమ ఓటు వేసి వచ్చారు. పది రోజులపాటు అటు కాంగ్రెస్ పార్టీ, ఇటు బిఆర్ఎస్ లతో పాటు బీజేపీ పార్టీ చైర్మన్ స్థానం కోసం పోటాపోటీగా రంగంలోకి దిగాయి. కాంగ్రెస్ విషయానికి వస్తే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రతి వార్డును తన భుజం మీద వేసుకొని అభ్యర్థుల గెలుపు కోసం పనిచేశారు. దాదాపు ప్రతివార్డులోనూ తిరిగి ఇంటింటి ప్రచారం ద్వారా తమ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇక బీఆర్ఎస్ లో మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ అంజనేయగౌడ్, నియోజకవర్గ ఇంచార్జీ బాసు హన్మంతునాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, మాజీ జెడ్పీటిసి పద్మావెంకటెశ్వర్ రెడ్డి, తదితరులు ప్రచారంలో దూసుకెళ్లారు. బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పాలమూరు ఎంపీ డీకే అరుణ, మాజీ ఎమ్మెల్యే డికె భరత సింహ్మారెడ్డి, డికె స్నిగ్ధారెడ్డి గద్వాలలో పట్టు సాధించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తూ చాపకిందా నీరులా బీజేపీ ఓటు బ్యాంక్ సాధించుకున్నట్లు పుకార్ బజార్ లో సికార్ కొడుతోంది. ఎవరికి వారుగా సైలెంట్ గా తమ పని తాము చేసుకుంటూ వెళ్ళిపోయారు. ఇక ఎన్నికలకు చివరి రెండు రోజులు అన్ని పార్టీలు ప్రలోభాలతో ఓటర్లకు ఎరవేసే ప్రయత్నం చేశాయి. ఇక ఎన్నికల రోజున అంటే బుధవారం ఉదయం నుంచి ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు ఎక్కడ బయటపడకుండా తమ పని తాను చేసుకుంటూ పోయారు. సాయంత్రం ఐదు గంటలకల్లా తమ తీర్పును బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేశారు. ఈ మధ్యలో ఒక రోజు గ్యాప్ రావడంతో ఓటర్ల నాడు ఏమిటో అర్థం చేసుకోలేక అటు నేతలు, కార్యకర్తలు, అభ్యర్థులు, చివరికి వార్డుల వారీగా ప్రజల సైతం ఉత్కంఠకు గురవుతున్నారు. ఎవరికి వారుగా ఫలితం తమవైపే ఉంటుందని నమ్ముతున్నారు. కట్ చేస్తే..

**ఎవరికి వారే ధీమా**

ఎన్నికల ఫలితాలు నేపథ్యంలో ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు తమకే మెజార్టీ వస్తుందని తామే మున్సిపల్ పీఠాన్ని అధిష్టిస్తామని చెబుతున్నారు. అయితే అధికార కాంగ్రెస్ పార్టీకి అవకాశాలు ఎక్కువ ఉన్నాయని సర్వేలు చెబుతున్నాయి. అయితే ఈ సీటును ఎలాగైనా నిలబెట్టుకుంటామని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చెబుతుంది. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరితకు కాంగ్రెస్ పార్టీ అదిష్టానం (డీసిసి) టికెట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం చేయడంతో చివరి నిమిషంలో బీఫామ్ లు ఇలా ఇచ్చి అలా చెల్లకుండా చేయడంతో ఆశావాహకులు ఆ పార్టీ ని వీడి బీఅర్ఎస్ పార్టీలో చేరి బరిలో దిగారు. కాంగ్రెస్ పార్టీలో ఓ వర్గం నేతలు బీఅర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపడంతో బీఆర్ఎస్ గ్రాప్ అమాంతం పెరిగింది. నెల కిందా బీఆర్ఎస్ మీద అంచనాలు లేకపోవడంతో సరిత వర్గీయుల రాకతో అమాంతం గ్రాప్ పెరిగిపోయింది. చాల చోట్ల కాంగ్రెస్ పార్టీని దీటుగా ఎదుర్కొనే స్థాయికి బీఅర్ఎస్ పార్టీ చేరింది. బీజేపీ పార్టీ చాపకిందా నీరులో చేరి, పలు వార్డుల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెమటలు పట్టించిన దాఖలున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ బీజేపీ పార్టీలు ఎవరికి వారే అంచనాలు వేసుకుంటూ లెక్కల్లో మునిగిపోయారు. మరికొద్ది గంటల్లో వాస్తవాలు తేలబోతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే బండ్ల ఇప్పటికే మున్సిపాలిటీ తమదేనని ప్రకటించారు మున్సిపల్ కౌన్సిల్ ఏర్పాటుకు తమ్ము సంసిద్ధం చేస్తున్నట్లు అభిప్రాయం తెలిపారు. దాదాపు 25 కు పైగా కౌన్సిల్ సీట్లు తాము సొంతం చేసుకుంటున్నట్లు ప్రకటించారు. అయితే తమ కూడా చాలా సీట్లు వస్తాయని బిఆర్ఎస్ పార్టీ భావిస్తుంది. బిజెపికి ఆశ ఉన్నప్పటికీ తాము గెలిచే సంఖ్యతో కీలకంగా మారబోతున్నామని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి 13నుండి 16 సీట్లు వస్తాయని సర్వే చెబుతుండగా, టిఆర్ఎస్ పార్టీకి 10 నుండి 12 సీట్ల వరకు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. బిజెపికి 10-12 ఛాన్స్ లభించే అవకాశం ఉంది అని, రెండు చోట్ల ఇండిపెండెంట్, ఒక చోట ఎంఐఎం గెలిచి అవకాశాలు లేకపోలేవు.. ఇక వేచి చూడాల్సిందే.



## ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 12(ప్రభాత ఉదయం)**

ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు గురువారం జరిగిన దేశవ్యాప్త సమ్మెకు కేంద్ర టీఎన్జీవో సంఘం మద్దతు పలికింది. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ పరిశోధన కేంద్రం గేటు వద్ద ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఓ పి ఎస్ పునరుద్ధరించాలని, 1.7.2023 నుండి 51% ఫిట్‌మెంట్‌తో పిఆర్సి ప్రకటన చేయాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని డీఏల విడుదల చేయాలని,నగదు తక్కువ ఈ హెచ్ ఎస్ ని పరిచయం చేయండని,పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను ఒకేసారి చెల్లించండని, కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరణ చేయాలని,అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి,ఖాళీ పోస్టుల భర్తీ చేయాలని, 4 లేబర్ కోడ్‌లను ఉపసంహరించు కోవాలని,పెండింగ్‌లో ఉన్న అన్ని డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్లతో మధ్యాహ్నం 1.00 గంటలకు జరిగే భోజన గంట ధర్నా చేపట్టారు.టీఎన్జీవో అధ్యక్షుడు,సెంట్రల్ యూనియన్ ఉపాధ్యక్షుడు మారం జగదీశ్వర్, ఏ ఐ ఎస్ జి ఈ ఎఫ్ ఎస్ ఎం హుస్సేనీ ముజీబ్ లు తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి రాజేంద్రనగర్ యూనిట్ నాయకులు మద్దతు పలికారు. ఈ ధర్నా కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఎం శ్రీనివాస్ యాదవ్, కన్వీనర్ ఎస్ యాదయ్య,డి బాలయ్య, అంజయ్య గౌడ్, సి రవికుమార్, కోశాధికారి నజీర్, జీ కృష్ణ, నవిత, గాయత్రి, అహ్మద్, జహంగీర్, రమేష్ లు పాల్గొన్నారు



రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన పీస్ కమిటీ సమావేశంలో పాల్గొన్న పోలీసులు, పీస్ కమిటీ సభ్యులు

## రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం


**బుద్వేల్, ఫిబ్రవరి 12 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. రాబోయే శివరాత్రి, రంజాన్ పర్వదినాలను సోదరభావంతో జరుపుకోవాలని సూచించడం జరిగింది .ప్రజలకి ఎటువంటి ఇబ్బందులు కలిగినా వెంటనే పోలీస్ వారికి తెలియజేయాల్సింది గా కోరారు . ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ముత్తు యాదవ్, సిబ్బంది, పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## 57 లక్షల రూపాయలతో పరారైన సీఎస్ఎం డ్రైవర్

**శేరిలింగంపల్లి : ఫిబ్రవరి 12.(ప్రభాత ఉదయం)**

ఎటీఎంలో క్యాష్ డిపాజిట్ చేసే వాహనం డ్రైవర్ 57లక్షలు రూపాయలతో ఉడాయించిన సంఘటన గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. గచ్చిబౌలి సీఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం (సిఎస్ఎం) క్యాష్ మెయింటెనెన్స్ సర్వీస్ సంస్థకు చెందిన సిబ్బంది గోపన్నపల్లిలోని యాక్సిస్ బ్యాంకు ఏటీఎంలో డబ్బులు డిపాజిట్ చేస్తున సమయంలో డ్రైవర్ అజిత్ అలీయాస్ శివ క్యాష్ పరారైనట్లు తెలిపారు. ఇద్దరు కస్టోడియన్స్ డబ్బులు ఏటిఎంలో డిపాజిట్ చేస్తున్న సమయంలో డ్రైవర్ వాహనం కుర్చున్నాడు. వాహనంలో కూర్చున్న డ్రైవర్ శివ 56 లక్షలరూపాయలతో పరారైనట్లు సీఐ తెలిపారు. తెల్లాపూర్ వరకు వెళ్లి అక్కడ తన నడుపుతున్న వాహనాన్ని విడిచిపెట్టి మరో వాహనంలో పారిపోయినట్లు పోలీసులు చెప్పారు. కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు నిందితుడి కోసం బృందాలుగా విడిపోయి పోలీసులు గాలిస్తున్నట్లు గచ్చిబౌలి సిఐ బాలరాజు తెలిపారు.



క్యాష్ డిపాజిట్ చేసే వాహనం డ్రైవర్ శివ (ఫైల్ ఫోటో)

## సింగరేణిలో కార్మిక సమ్మె ప్రభావం

**సమ్మెతో పూర్తిగా నిలిచిన పనులు**

**పెద్దపల్లి, ఫిబ్రవరి 12(ప్రభాత ఉదయం)**

దేశవ్యాప్త సమ్మెలోభాగంగా సింగరేణి రామగుండం ఏరియాలోని ఆర్జీ-3, అర్జీ-2, ఏపీఏ ప్రాంతాల్లో పర్మనెంట్, కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్య సమ్మెతో పనులు నిలిచిపోయాయి. కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ కార్మిక వర్గం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బీఎంఎస్ మినహా అన్ని కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో కార్మికులు స్వచ్ఛందంగా విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు.గోదావరిఖని 2వ బొగ్గు గని ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో నాయకులు నిరసన చేపట్టారు. నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికుల హక్కులను హరించి వేస్తుందని నాయకులు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని లేదంటే భవిష్యత్తులో కార్మికులకు మనుగడ ఉండదన్నారు. అలాగే గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న సింగరేణి బ్లాక్ లను సింగరేణి సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## సింగరేణి సిఎండిగా బుద్ధప్రకాశ్ బాధ్యతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12(ప్రభాత ఉదయం)**

సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో అధికారిక బాధ్యతలు స్వీకరించారు. 2002 బ్యాచ్ తెలంగాణ కేడర్‌కు చెందిన బుద్ధ ప్రకాష్ గతంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేశారు. రవాణా, భూమి రికార్డులు , సామాజిక సంక్షేమంలో విస్తృత అనుభవం ఆయనకు ఉంది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల కమిషనర్ , ఇన్‌స్పెక్టర్ జనరల్, సర్వే సెటిల్మెంట్లు అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ , భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు.



## కార్మిక చట్టాలకు నిరసనగా బంద్

**తెలంగాణలో పలుచోట్ల ఆందోళన**

**హైదరాబాద్, ఫిబ్రవరి 12(ప్రభాత ఉదయం)**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మె ప్రశాంతంగా కొనసాగింది. తెలంగాణ రాష్ట్రంలో సమ్మెతో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో సేవలు నిలిచిపోయాయి. సార్వత్రిక సమ్మెకు సహకరించాలని డ్రైవర్లు ఎక్కడికక్కడే బస్సులు, కార్లు, ఆటోలను అడ్డుకున్నారు. రోడ్డుపైనే వాహనాలను నిలువరించి ప్రయాణికులను దించేస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొన్ని చోట్ల కాలి నడకనతో తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ సమ్మెకు సహకరించాలని డ్రైవర్లు ప్రజలను వేడుకుంటున్నారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్య చర్యతో పనులు నిలిచిపోయాయి. కాగా, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న భారత్ బంద్‌కు కేంద్ర కార్మిక, రైతు సంఘాల ఐక్య వేదిక పిలుపునిచ్చింది. సమ్మె కారణంగా బ్యాంకింగ్, బీమా, రవాణా రంగాలకు అంతరాయం ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, జాతి వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్త సమ్మెను నిర్వహిస్తున్నట్లు జనవరి 9న కొన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ప్రకటించిన విషయం తెలిసిందే.



## 2 లక్షల 50 వేలు రూపాయల ఎల్ ఓసిను అందజేసిన ఎమ్మెల్యే బండ్ల

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12(ప్రభాత ఉదయం)**

సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వైద్యానికి వరం లాంటిదని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్దకల్ మండలం కేంద్రానికి చెందిన కే సుధాకర్ కే. సుధాకర్ వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్ష 50 వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ ఎంపీటీసీ లక్ష్మన్న నాయకులు తిమ్మరాజు, ప్రభాకర్, పరశురాముడు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608